# గుంటూరు నగరంలో నాటక కళాపరిషత్తులు

ఇల్లు కట్టి చూడు.. పెళ్లి చేసి చూడు అనేది పాత సామెత. నాటకం ఆడి చూడు.. ఆడించి చూడు అనేది ఆధునిక సామెత. నాటక రంగ వికాసానికి పరిషత్తుల కృషి కూడా గణనీయమైనది. పరిషత్తు అనే మాటకు సభ; కూటము; సంస్థ; సదస్సు; సమావేశము అని నిఘంటు అర్థాలున్నాయి. ప్రేక్షకులకు ఉత్తమమైన ప్రదర్శనలను చూపించడానికి వేరు వేరు ప్రదేశాల నుండి సమాజాలను ఒక చోటకు రప్పించి ప్రదర్శనలను ఏర్పాటు చేయుట పరిషత్ లక్ష్యం.. లక్షణం. ఆ ప్రదర్శనల మధ్య ఒక పోటీతత్వాన్ని కలిగిస్తే తమ ప్రతిభను అత్యుత్తమంగా ప్రదర్శించే అవకాశం కలుగుతుందని ప్రదర్శకులు భావిస్తారు. పరిషత్తుల ఆరంభ దశ నుండి ఇప్పటి వరకూ నిర్వహణా ధురీణత్వంలో గుంటూరు జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది.

1914లో బందరులో కె. వెంకట్రామయ్య అనే పుస్తకాల వ్యాపారి తెలుగునాట తొలిసారిగా ధర్మవరం చిత్రనళీయం నాటక పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో బందరు ఇండియన్ డ్రమెటిక్ కంపెనీ సమాజానికి ఉత్తమ ప్రదర్శన; బందరు నేషనల్ థియేటర్‌కు చెందిన వెంపటి వెంకటకృష్ణకు ఉత్తమ నటుడు; రాజమండ్రి నాటక సమాజానికి చెందిన ముప్పిడి జగ్గరాజుకు ఉత్తమ నటి బహుమతులు లభించాయి. 1915లో వెంకట్రామయ్య గారే ఇచ్ఛాపురపు యజ్ఞనారాయణ శాస్త్రి గారి రసపుత్ర విజయం నాటక పోటీలను నిర్వహించారు. 1916లో ~~[illegible]~~ బందరులోనే వేణీసంహార నాటక పోటీలు జరిగాయి. 1916లో ఆంధ్ర నాటక సమావేశానికి అధ్యక్షులైన పురాణం సూరిశాస్త్రి

నాటక పరిషత్తు పేర పోటీలను నిర్వహించారు. 1917లో గుంటూరులో బలిజేపల్లి లక్ష్మీకాంతకవి సత్యహరిశ్చంద్ర నాటక పోటీలు జరిగాయి. అప్పటినుంచి వర్తమానం వరకూ గుంటూరు నగరంలో చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి సన్మాన సంఘం హిందూ కళాశాలలో పాండవోద్యోగ పోటీలను నిర్వహించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని గుంటూరుకు తరలించిన సందర్భంలో విశ్వవిద్యాలయ అంతర కళాశాలల పోటీలను గుంటూరులో నిర్వహించారు. మండవపాటి రామలింగేశ్వరరావు ఆంధ్ర విజ్ఞాన లలితకళా పరిషత్తు ఆధ్వర్యంలో నాటక పోటీలను నిర్వహించారు. అనంతరకాలంలో అనవేమస్ క్లబ్; జేసీస్ క్లబ్; యస్.వి.ఆర్. కళాపరిషత్; ఇందిరాగాంధీ నాటక కళాపరిషత్; అల్లూరి సీతారామరాజు కళాపరిషత్; గుంటూరు కళాపరిషత్; ఎన్.వి.ఆర్. క్లబ్ కళాపరిషత్; గుంటూరు నగరపాలక సంస్థ యువజనోత్సవాలు; యన్.టి.ఆర్ కళాపరిషత్; గువ్వాడి శ్రీమన్నారాయణ కళాపరిషత్; డాక్టర్ కాసరనేని సదాశివరావు కళాపరిషత్‌లు నాటక పోటీలతో పాటు నాటకోత్సవాలను నిర్వహించాయి.

## సత్యహరిశ్చంద్ర నాటక పోటీలు

1916లో గుంటూరులో సత్యహరిశ్చంద్ర నాటక పోటీలు జరిగాయి. ఈ పోటీలలో బలిజేపల్లి లక్ష్మీకాంత కవి రచించిన సత్యహరిశ్చంద్ర నాటకాన్ని మాత్రమే సమాజాలు ప్రదర్శించాలనే నిబంధనను విధించారు. ఈ పోటీలకు అప్పటికే హరిశ్చంద్ర పాత్రలో జీవించిన హరిప్రసాదరావు న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. ఈ పోటీలలో డి.వి. సుబ్బారావు (పివియర్) ప్రదర్శించిన బందరు నాటక సమాజానికి ప్రథమ బహుమతితో పాటు ఉత్తమ నటునిగా డి.వి. సుబ్బారావు ఎన్నికయ్యారు. హరిశ్చంద్ర నాటక పోటీలలో డి.వి. సుబ్బారావు నటనను చూసి వేదిమనలను మించి పోయేనన్నటని పెద్దగా వ్యాఖ్యానించారట. ఈ పోటీలకు న్యాయనిర్ణేతగా వ్యవహరించిన హరిప్రసాదరావు నిష్పక్షికతను శ్రీనివాస చక్రవర్తి ఈ విధంగా పేర్కొన్నారు.

"రాజమండ్రికి చెందిన బ్రహ్మజోస్యుల సుబ్బారావు హరిప్రసాదరావు భక్తులలో ఒకరు. బ్రహ్మజోస్యుల కూడా హరిశ్చంద్ర పాత్రధారణలో అప్పటికే పేరు ప్రఖ్యాతులు పొందారు. ప్రసాదరావు గారికి తనపై ఉన్న అభిమానంతో బహుమతి తప్పక ఇస్తారని బ్రహ్మజోస్యుల ఆశించారు. కాని ఉత్తమ నటుని బహుమతి బి.వి. సుబ్బారావుకు దక్కింది. బహుమతి ప్రదాన సభ అనంతరం బ్రహ్మజోస్యుల 'అబ్బాయి మీలాగ యాక్ట్ చేశాడు. కాని మీరు మెడల్ ఇప్పించలేదు' అని హరిప్రసాదరావుతో అన్నారు. "హరిప్రసాదరావు లాగ యాక్ట్ చేశావు కాబట్టి నీకు మెడల్ దక్కలేదు" అని బదులిచ్చారు.

## <u>ఆంధ్ర విజ్ఞాన లలిత కళాపరిషత్</u>

ప్రసిద్ధ నటుడు; దర్శకుడు; రచయిత వందపాటి రామలింగేశ్వర రావు ఈ సంస్థను 1953లో గుంటూరు కేంద్రంగా నెలకొల్పారు. ఈ సంస్థ పక్షాన అనేక నాటకాలను ప్రదర్శించారు. గుంటూరు పట్టణంలో తొలిసారిగా నెలవారీ నాటక ప్రదర్శన విధానాన్ని ప్రవేశపెట్టి ప్రముఖుల నాటక ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. ఆంధ్ర నట పితామహ హరిప్రసాదరావు వర్ధంతి సభలను ప్రతి ఏటా అక్టోబర్ 7న గుంటూరులో నిర్వహించి పేద కళాకారులకు ఆర్థిక సహాయము చేశారు. 1970లో పద్య నాటక పోటీలను; 1976 సాంఘిక నాటక పోటీలను గుంటూరులో నిర్వహించారు. గుంటూరు మెడికల్ కళాశాల ప్రాంగణంలో పద్య నాటక పోటీలను శ్రీ వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో సాంఘిక నాటక పోటీలను నిర్వహించారు. పద్య నాటక పోటీలలో బలిజేపల్లి సత్య హరిశ్చంద్ర పోటీలు నిర్వహించగా న్యాయనిర్ణేతలుగా జమ్ముల మడక మాధవరామశర్మ; కరుణశ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రి)

→

పత్తిపర్తి ప్రజ్ఞాచార్యులు వ్యవహరించారు. ఈ పోటీలలో నెల్లూరు పొన్నాల రామసుబ్బారెడ్డి సమాజానికి ప్రథమ బహుమతి; బందరు టి.వి. సుబ్బారావు కుమారుడైన టి.వి. సుబ్రమణ్యం సమాజానికి ద్వితీయ బహుమతి లభించాయి.

గుంటూరు కళాపరిషత్.

కళ ప్రజలది. ప్రజల జీవితపు లోతుల్లోకి దాని వేళ్లను విస్తరింప చేయాలి. ప్రజల మనోభావాలకు, ఆశయాలకు, కాంక్షలకు సమన్వయాన్ని సాధించి, సమైక్య పరచి వారిని సముద్ధరించాలనే సదాశయం; సత్సంకల్పంతో గుంటూరులో 1997లో గుంటూరు కళాపరిషత్‌ను స్థాపించారు. గుంటూరు నగరంలో సాంస్కృతిక స్ఫూర్తి నెలకొన్న తరుణంలో అవగాహన; అభ్యుదయ రచయితల సంఘం; ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి; కళాకారుల వేదికల కలయికతో గాంధ్రి వంటి సంస్థల కలయికతో ఈ సంస్థ ఆవిర్భవించింది. ఈ పరిషత్ ప్రధాన ఆశయాలలో ఒకటిగా ప్రకటించిన ప్రకటించిన సమయానికి ఖచ్చితంగా ప్రదర్శనలు ప్రారంభించటం అనే అంశాన్ని ఇప్పటి వరకూ టి.జి. తప్పకుండా అమలు చేస్తూ రాష్ట్రంలోని పరిషత్తులకు ఆదర్శంగా నిలిచారు. 1997 నుండి పది సంవత్సరాల కాలం పోటీలను నిర్వహించి 2007 నుండి ప్రతి ఏటా నాటకోత్సవాలను నిర్వహిస్తున్నారు. 2007లో దశాబ్ది ఉత్సవాలను నిర్వహించి దృశ్యం పేరుతో ప్రత్యేక సంచికను ప్రచురించారు. ఐదు సంవత్సరాల కాలం తెలుగు నాటకరంగ దినోత్సవ వేడుకలను →

ఎస్.కె. మిశ్రో; పావలా శ్యామల; నేతి పరమేశ్వరశర్మ,
ఎన్. తారక రామారావు వంటి నాటక రంగ ప్రముఖులకు
పురస్కారాలను ప్రదానం చేశారు. పరిషత్తు నిర్వహణతో
పాటు ప్రయోగాత్మక నాటకం - ప్రయోజనం; తెలుగు నాటకం -
ప్రజాదరణ; నాటక రచన - ఆధునిక ధోరణులు; ఈశతాబ్ది
నాటకం విభిన్న ధోరణులు; నాటక రంగం నేడు - రేపు
అనే అంశాలపై సదస్సులను నిర్వహించారు. గతానంతరము
దశాబ్దాలుగా ఉన్నత ప్రమాణాలతో నాటక పోటీలు; ఉత్సవాలను
నిర్వహిస్తున్న గుంటూరు కళా పరిషత్ ప్రస్థానంలో కొండ
శివరామిరెడ్డి; బి. మూర్తి; వల్లూరు తాండవకృష్ణ; నాయుడు
గోపి; ఆలోకం పెద్దబ్బయ్య; డాక్టర్ పాపినేని శివశంకర్; పెనుగొండ
లక్ష్మీనారాయణ; వల్లూరు శివప్రసాద్; డాక్టర్ చిట్టినేని శివనాగేశ్వర
రావు; కొల్లా కృష్ణారావు; ఎం.వి.ఎస్. ప్రసాద్; మల్లికార్జున
రావు కృషి ప్రశంసనీయం.

ఎన్.వి.ఆర్. కళాపరిషత్

నాటక రంగ వికాసం కోసం ఇతోధికంగా ఆర్థిక, హార్దిక
సహాయ సహకారాలను అందిస్తున్న ఎన్.వి.ఆర్ అండ్ సన్స్
స్టీల్ రోలింగ్ రూమ్ ఎన్.వి.ఆర్ కళాపరిషత్తు పేరుతో
1998 నుంచి ఏడు పర్యాయాలు రాష్ట్రస్థాయి పోటీలను
నిర్వహించింది. ఈ పరిషత్తును రంగస్థల సినీ నటులు
మురళీమోహన్ ప్రారంభించారు. ఈ పరిషత్ పోటీలలో
పాల్గొన్న కళాకారులు; సాంకేతిక నిపుణులకు సంస్థ
ఆర్.టి.సి. స్వీట్ కాప్టిలను బహూకరించింది. ఈ పరిషత్
(PRO)

నిర్వహణలో గుమ్మడి శ్రీమన్నారాయణ; కావ్య సత్య రామకృష్ణ ప్రసాద్, యన్. కోటేశ్వర కీలక పాత్రను పోషించారు.

<u>అ.జో.వి.భో. ఫౌండేషన్</u>

అప్పాజోస్యుల; విష్ణుభొట్ల ఫౌండేషన్ 1999లో గుంటూరు కళాపరిషత్ సౌజన్యంతో గుంటూరులో నాటిక పోటీలను నిర్వహించింది. ఈ పోటీలలో గల్లూరి వెంకటేశ్వర్లు; జెయలు డాక్టర్ యల్లాప్రగడ ప్రకాశరెడ్డి; టి.యస్.యన్.మూర్తి; మల్లికార్జునరావు; యం.వి.యస్. నరసింహారావు వంటి 9 మంది న్యాయ నిర్ణేతలను ప్రేక్షకుల మధ్య కూర్చోబెట్టి ప్రయోగం చేశారు. ఈ పోటీలలో రసఝరి పొన్నూరు సంస్థ ప్రదర్శించిన పకిరంట్లో పుట్టింటి ఉత్తమ ప్రదర్శన బహుమతి పొందింది. 2018లో అప్పాజోస్యుల; విష్ణుభొట్ల, కందాళం ఫౌండేషన్ సంస్కృతి సంస్థతో కలిసి నాటిక పోటీలను నిర్వహించింది. ఈ పోటీలకు జోడి గుంటూరు రామచంద్రమూర్తి; యం. దివాకర బాబు, మద్దిరాల సోమేశ్వరరావు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ పోటీలలో జనత్రేణి విజయవాడ సంస్థ ప్రదర్శించిన గుర్తు తెలియని శవం ఉత్తమ ప్రదర్శన బహుమతి పొందింది.

<u>నంది నాటకోత్సవాలు.</u>

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చలనచిత్ర; టెలివిజన్ నాటకరంగ అభివృద్ధి సంస్థ 1999లో గుంటూరులో ప్రాంతీయ నంది నాటకోత్స →

పాలను గుంటూరు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నిర్వహించింది. ఈ పోటీల సాంఘిక నాటిక విభాగంలో సంగం డైరీ క్రియేషన్స్ (వడ్లమూడి) రావణకాష్టం; యన్.వి.ఆర్. క్రియేషన్స్ జారుడు మెట్లు ప్రథమ; ద్వితీయ స్థానాలలో నిలిచాయి. 2012 ఫిబ్రవరిలో 2011 నంది నాటకోత్సవాలు గుంటూరులో జరిగాయి. ఈ సందర్భంగా నందమూరి తారక రామారావు రంగస్థల పురస్కారం బాపట్లకు చెందిన రంగస్థల నటుడు; రచయిత; దర్శకుడు కె. యస్.టి. సాయికి ప్రదానం చేశారు. 2016 నంది ప్రాంతీయ నాటకోత్సవాలను 2017 జనవరిలో గుంటూరులో నిర్వహించారు.

గుంటూరు నగరపాలక సంస్థ 1998, 1999 లో రాష్ట్ర స్థాయి నాటికల పోటీలను నిర్వహించింది. 1985లో పోలీస్ శాఖకు చెందిన కె. మోహనరావు 1985లో ఇందిరాగాంధీ నాటక కళాపరిషత్ ను నిర్వహించారు. గుంటూరు అనవేమస్ట్రీట్; జేసిస్ క్లబ్ కూడా నాటికల పోటీలను నిర్వహించాయి. కాట్రగడ్డ రామకృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో గవ్వాడి శ్రీమన్నారాయణ కళాపరిషత్; డాక్టర్ కాసరనేని సదాశివరావు కళాపరిషత్; యన్.టి.ఆర్. కళాపరిషత్ ఆధ్వర్యంలో 2006 నుండి ప్రతి ఏటా నాటకోత్సవాలను నిర్వహించారు. గుంటూరు నగరంలోని పాత గుంటూరులో 1978లో జంగాల సీతారామయ్య; దశరథ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు నాటక కళాపరిషత్ ను నిర్వహించారు. 2006లో ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ఆహ్వాన నాటిక పోటీలను గుంటూరు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నిర్వహించారు.